# మరో ఆకలి కథ

ప్రసేన్



ఇంతా గమ్యానికి సగం దూరంలోనే వున్నానని విసుగుతోమండి పడుతున్నాడు సూర్యుడు. ఆ సమయంలో కూడా రద్దిగా దుకాణాలతో స్మశానంలో వాల్తున్న కాష్టంలా వెల్గిపోతోంది సెంటర్. అందాన్ని అరువు తెచ్చుకుని సామాన్యుడిన్ని వూరించి వరసాలాడే పాషాణాలు....వున్నవాళ్ళకేఅవి దుకాణాలు, లేనివాళ్ళకు వస్తు ప్రదర్శన శాలలు. రద్దీ ....అంతా రద్దీ.

అద్దంలాంటి రోడ్డుమీద చీమల్లా జనం. అద్దం మూలమీదరెండు ప్రాణమున్న చిన్న, పెద్ద ముద్దలు- కొత్త గుడ్డకు మాసికల్లా వాళ్ళ ముందు పరిచిన గుడ్డకూడా ఖాళీగానే వుంది - వాళ్ళ కడుపుల్లా - మనదేశంలో సోషలిజంలా వున్న చీమల నిర్దయకు ప్రతీకగా.

వళ్ళప్పగించి కళ్ళప్ప గించేది రూపాయికోసం- పెద్దముద్ద ఇపుడా

అవకాశమూ లేకుండా కుళ్ళిందా వొళ్ళు ఎన్నో రూపాయలు మింగి.

చివరకు మిగిలిన, కట్టిన ఊపిరి తెంపుకుపోయిన పిరికితనం గుర్తొచ్చి నపుడల్లా వాడంటే జాలి- పిరికి తనపు ప్రతిరూపాన్ని చూస్తున్నపుడల్లా కడుపు కోత పెద్దముద్దకు.

చిన్న పిరికితనం బ్రతికుందంటే ఎవడూ నమ్మడు.

గాలి - కడుపుసు వీపునుండి వేరు చేయడం చూస్తే తప్ప..

చిన్న పిల్లాడు బెలూన్ వూదుతున్న అనుభూతి....

ఎపుడు పేల్తుందో అన్నట్టు గాలిని భోంచేస్తున్న కడుపుబూర.

తారాజువ్వల్ని కడుపులో త్రిప్పు తున్న ఆకలి పేగుల్ని కొరుకుతోం ది తిందామని.

ఆకలిలా మండుతున్న సూర్యుణ్ని చూపి ఆ శరీరాల్లోని ప్రతి భాగం ఏడు స్తోంది చెమట కన్నీరు కారుస్తూ. అది మూడు రోజులుగా తాగుతున్న మునిసి పాలిటీ కుళ్ళు నీరు. వీధిపాలిటి వరం.

కుళ్ళు శరీరం వ్య భి చా రా న్ని అడుక్కోమంది. పక్క చీమా తల తిప్పి చూడటం లేదా ముద్దలవంక అదోపాపంలా ....

ఆరు పూటల ఆకలి కేకలకు భయ పడి చిన్నకళ్ళ స్పృహ పారిపోయింది.

పెద్ద కళలోంచి ముక్కలు ముక్క లుగా చూపులు.

చిన్న కళ్ళు తెరిపించాలని పెద్దకళ్ళ తపన.

తపన చేతులు చాపింది.

ఘరానా చీమలు దూరంగా జరి గాయ్.

పేద చీమల కళ్ళలో అసహాయత.

ధనవంతుల గుండెలదే లోహమో? ఎంతకూ కరగవు!

ఏదో సూటు గుండె కరిగి తనవేపు కదలడం చూసిందో చూపు ముక్క. ఆశ కళ్ళు తెరిచింది, పూర్తిగా, బల వంతంగా సూటు గుండె, జేబులో చేయిపెట్టింది.

పది రూపాయల నోటు గద్దమీద- కళ్ళలో మెరుపై మెరిపించింది.

అపనమ్మకం నోటుకేసి చే తి ని పంపింది.

సూటుకాలు నోటుమీదకు జరిగింది.

కళ్ళలో వెలుగు పూగిప లాడింది.

ఆకలి దీనంగా చూపింది.

సూటు ఏదో చెప్పింది. దైన్యం భయంగా దూరం జరిగింది కరిగిన గుండె కాదు కరిచే గుండె.

పది రూపాయల కోపం కొడుకు నమ్మకోవడమా? లేదు వీల్లేదు!

## శిక్ష

మా అమ్మా నాన్నా
జూదపు ఆటలో
నేల మీద పడ్డ పావులా
జీవిత చదరంగంలో
ఓడిపోయి
వేలం పాట వేదికమీద
నిలబడ్డాను

**రాజా వి జయపారథి**

మళ్ళీ మళ్ళీ చెప్పింది కరిచే గుండె.

అన్నం, కన్నప్రేమ రెంటి మధ్య నోటు!

ఆకలి కన్నప్రేమను గెల్చింది. కడుపును కాల్చింది.

సూటు మొహంలో గర్వం. నోటు మించిపాలు జరిగింది- జరిగిన కాలు ఎవర్నో పంపింది. ఇపుడు అద్దంమీద నొక్కుతే మాసిక. మాసిక చేతిలో నోటు- నోటులో ఇవాళ, రేపు. మళ్ళీ ఎల్లుండి మామూలుగానే అన్నమెలా అన్న ప్రశ్న.

ఇంకిద్దరు బిడ్డలున్నా బావుండేది. మరో రెండ్రోజులు సులాగ్గా గడిచి పోయేదనే వింత ఆలోచన నోటును కొనుక్కున్న ఆకలికి

పది రూపాయల్తో ఏమేం తినొచ్చో అన్నీ తినేసింది ఆకలి రెండ్రూపాయల ఎలుకల మందుతో సహా. తర్వాత గ్లాసుడు మంచినీళ్ళు తల్లిప్రేమ చచ్చి ఆకల్ని చంపింది.

బిడ్డ కూర్చిన తారాజువ్వల ఆకలి శాశ్వతంగా ఆరింది

సూటు ఇద్దరు బిడ్డల్లో వచ్చి ఆరిన ఆకల్ని దహనం చేసింది. రాని కన్నీరు ముందు చూపుతో ఓట్లకోసం.

అందమైన అద్దం మీద అడుక్కుంటూ సిరికి తనం.

అడుక్కున్నది లాక్కుని సూటు ఇచ్చే రెండు ముద్దల కూలి.

నక్కోసారి అదితినే అవకాశం కూడా ఇవ్వని జాలిలేని చీమలంటే కసి; తనంటే కసి, తన బ్రతుకంటే ఏహ్యత, లోకమంటే మంట.

పదేళ్ళ క్రితం తెరచిన తన కళ్ళు పొడిచేసిన సూటంటే కోపం.

తమ మూడు నిమిషాల సుఖం కోసం తనకు జన్మనిచ్చిన వారంటే ఎర్రబడాలన్నా ఎర్రబడని కళ్ళకు తన లాంటి వాళ్ళ కళ్ళు పొడిచి సిసీలో మస్తున్న సూటు గుండెల్లోగు నపాలు దింపాలనేంత పగ.

ఏమీ చెయ్యలేని నిస్సహాయత

మెదడులో మరయేకు దింపుతున్న ఆలోచన -తన చీకటికి కారకులెవరని సమాధానాలు పుట్టెడు వాటిబాధల్లా.★